# నిర్జీవి గమనం

వెళ్లొస్తానని వెంకట్రావుతో రామం చెప్తాడు. కాని మొహాన్ని నెత్తురు చుక్క ఉండదు.

పోనీ కష్టంగా ఉన్నప్పుడు మానేయకూడదూ? యెందుకు బెంగ? అంటాడు వెంకట్రావు. గడియారం గంట కొడుతుంది. తలయెత్తి చూస్తాడు రామం. ఏడుగంటలు. యీ విశ్వంలో ప్రతివస్తువూ తనపని ముగిశాక అసలు విరామం యెందుకుండాలి?

దిగులుగా తలవాల్చి శూన్యదృక్కులతో నెమ్మదిగా చెప్పి మెట్లుదిగుతాడు రామం.

తన యింటికీ ఆఫీసుకు రెండుమైళ్లు దూరం ఉంటుంది. ఆ దూరాన్ని బహుశా రామం ఆలోచించడు. ఆలోచిస్తే అసలు ఆ దూరం తరగదేమో కూడా. వంచిన బుర్ర యెత్తకుండా నడుస్తూ పోతే తనమార్గం తాను జాగ్రత్తగా అవగాహిస్తున్నాడనుకుంటారేమో! అసలు కారణం వేరు. తన బుర్ర మీద యేదో బరువుంది. ఆ బరువుతో తన శిరస్సు క్రుంగుతోంది. యెన్నెన్నో ఆలోచనలు పరుగెడతాయతని బుర్రలో. ఇన్ని ఆలోచనలకు ఆటపట్టయిన తన మెదడు ఒకప్పుడు యెందుకు యింకిపోతుందో యెవరికి తెలుసు? తన శరీరం తనకు బరువైనట్టు మోసుకెళ్తాడు. నిజానికి చుట్టూ ఉన్న ప్రతీవస్తువూ తన బరువంతా అతనిమీద చూపిస్తున్నట్టనిపిస్తుంది. ఆఖరికి తనకు తానే బరువవుతాడు. అయితే యీ భారం అంతా యెవరికోసం అతను మోస్తున్నాడో! ఈ శృంఖలాలను తెంచుకు విహరించాలని నిజానికి ప్రయత్నిస్తున్నాడేమో! తనకు తానే ఊహించుకోలేడా అవస్థ. ఒక్కమారు తన గమనం మందగిస్తుంది. అప్పుడనుకుంటాడు — తాను నివ్వెరపోయి శరీరాన్ని బలాత్కారంగా వెంట లాగుతున్నానని అప్పుడనుకుంటాడు. తన ప్రాణంతో మెలిపడిన జీవాలు యీ విశ్వం నుంచి తాను నిరమించినా తనతో వస్తాయి.

ఇలా మరి కొద్ది అడుగులు పడతాయి. తన శరీరంలోంచి దారి చేసుకు దూసుకు పోతున్నట్టు. కాని చప్పుడు. ఆ నాలుగు రోడ్ల కలయికలో పోలీసు ప్రాణం నాటుకుపోయి ఉంటుంది. చేతులు లేస్తూ వాలుతూ దారి చూపిస్తాయి. ఆ దృశ్యం చూస్తే తనకే నగు వేస్తుంది. తన విధిని తాను నిర్వర్తించలేక నివ్వెరపోతున్నాననిపిస్తుంది.

ఆ పోలీసు మొహం నవ్వుతుంది. జటాల్లోపోయే మనిషిని చూస్తూ అతనికూడా సుఖం ఉంది. ఆనందం ఉంది. తన అవస్థకు తానే కారణం. ఆత్మనిందలో ఒక నిశ్చయం గొంతు వేస్తుంది. అతని హృదయంలో భారంలేని బాధని ఊహిస్తాడేమో! చరచరా అడుగులు పడుతూ ఉంటాయి. గమనవేగం లావు అవుతుంది.

## భాట్టం శ్రీరామమూర్తి


అక్షణంలో తన ఎల్లల్ని తాను ఊహించుకుంటాడు. మిఠాయిపొట్లం యిచ్చి 'అమ్మా తిను అంతా నీకే' అని మళ్ళీ తాను అన్నట్టు ఊహిస్తూ ఉంటాడు. 'ఒసేయ్ మన కష్టాలు కాలం చేసేయి. మనం సుఖాన్ని తోడు గుదాం మన జీవానికి' భార్యతో అంటున్నట్టు పగటికల.

ఇంతలో తిరిగి తలపుల తరంగాలు మారుతవి. పైపై మెతయింకో ఆత్రపడుతాడు. "యివాళ ఎను ఎకుం బావుకు తప్పక రావాలి' అని తన ఆఫీసరు మాటలు. యిది రమారమి ప్రతిదినం ఉండే హెచ్చరికే. అయినా మాట పడవలసివస్తుందని బెంగపడతాడు. ఇంతకీ ఆఫీసు వేళ కాకపోయినా ప్రతిదినం తానిల్లా యెందుకు వెళ్ళాలి? నిర్మొహమాటంగా తన ఆఫీసరుని యెందుకు అడగకూడదు? పర్వతాన్ని పెకలించడం సాధ్యం కాదు. పాతుకుపోయిన ఆచారాన్ని యిటు లేదనడం మరీ సాధ్యం కాదు. తాను అందుకు సాగుకోపోవడంలోనే తన మంచితనం ఉందని ఊహిస్తూ ఆ మరుపు దాటుతాడు. గదిలో ప్రవేశిస్తాడు. కాగితాల పై కలం సాగుతూనే ఉంది. పేగులు ఎందుకు కూస్తాయో! స్నేహితుడు యెందుకు కొంగుకుందో పోయి భోజనం చేసుకు అరగంటలో రమ్మనేమాట వింటాడు. కుర్చీలో వాస్తురుపోయిన దేహాన్ని నీరంగా సావధానంగా భ్రమ చేస్తాడు. సాగితారు యగాసాన ముద్వాసన చెప్తాడు. అసలు బయట యింకా ఎడగు "మధ్యాహ్నం చాలా పని ఉంది తొందరగా రావాలి" ఆఫీసరు చెప్పింది నిజమే. ఆ పని పూర్తి కావద్దూ? మరి తనెప్పుడు పూర్తిచేస్తాడు?

(52 వ పేజీ చూడండి)


హక్స్లీ మింటోజినో

కీళ్లనొప్పులు నడుముపట్లు తుంటినొప్పులు వాతనొప్పులు, నరములనొప్పులు & వ్యాధులు, రొమ్ము పడిశము వలన కలుగు తీవ్ర బాధలను వెంటనే పోగొట్టును




కెమిస్టు లందరివద్దను, స్టోర్సులలోను, లభించును

ఆంధ్ర రాష్ట్రమునకు సోలు ఏజంట్లు... సాకీసులు

విజయ మెడికల్ సిండికేట్
విజయనగరం సిటీ

# ★ సినిమా వార్తలు ★

ఈ కథను భారతీయ వాతావరణాని కనుగుణంగా మారుస్తున్నారు. కథలో కూడా కొన్ని మార్పులు చేస్తున్నారని, తెలుస్తున్నది. మహారాజుగా ఎస్. వి. రంగారావు, మంత్రిగా ఆర్. నాగేశ్వరరావు, పేదబాలుడి తండ్రిగా కోటీశ్వరరావు, తల్లిగా లక్ష్మీరాజ్యం, పేదబాలుడి సోదరిగా గిరిజ నటిస్తున్నారు. కథలో రాజకుమారుడికి చివరిదాకా రక్షకుడుగా నిలిచిన మైల్స్ హెండన్ (తెలుగులో పెట్టిన పేరు 'సుధీర్') పాత్రకు సికిందరాబాదు నివాసి మిస్టర్ లక్ష్మణ్ అనే యువకుని బుక్ చేశారు. రాజకుమారుడు, సరిగ్గా అతన్నే పోలివుండే పేదబాలుడు పాత్రలకు కవలపిల్లలిద్దర్ని బుక్ చేశారు. ఈ పిల్లల నటనమీదే చిత్రం విజయం ఎక్కువగా ఆధారపడి వుంటుంది గనుక వారిపై పూర్తి శ్రద్ధతీసుకోదలచామని సుబ్బారావుగారన్నారు.

* * *

వినోదావారి "దేవదాసు" తెలుగుచిత్రం త్వరలో సుమారు తొమ్మిదికేంద్రాల్లో శతదినోత్సవం జరుపుకోనున్నది. ఈ సందర్భంలో "దేవదాసు"యూనిట్ వారు అన్ని కేంద్రాలూ పర్యటిస్తారని తెలుస్తున్నది.

* * *

గోదావరి వరద బాధితుల సహాయార్థం మద్రాసులోని నటీనటుల్లో అధిక సంఖ్యాకులు ఆంధ్రదేశంలో పర్యటించనున్నారు. నాటక ప్రదర్శనలద్వారా వీరు సొమ్ము సేకరిస్తారు. దీనికోసం సినిమా ప్రముఖులందరూ చేరి చురుకుగా సన్నాహాలు సాగిస్తున్నారు. ★

# ప్రశ్నలు - సమాధానాలు

(49-వ పేజీ తరువాయి)

మరణించి వుండవచ్చు. మద్రాసులో చూపించబడిన కాపీలో ఆమె మరణించలేదు. మొదట తయారుచేసిన చిత్రంలో ఆమె మరణం చూపించారనీ, అందువల్ల చిత్రంలో ట్రాజిడీ మరీ దుర్భరంగావుండి ప్రేక్షకులను తృప్తిపరచలేదన్న శంకతో నిర్మాతలు ఆమె బ్రతికే వున్నట్లుగా మార్చారనీ తెలుస్తున్నది.

* * *

జవ్వాది వెంకటరామారావు—కోరుమిల్లి.

భూతల స్వర్గం అంటే ఏమిటి? అది ఆంధ్రలో ఎక్కడ వుందో తెలవిస్తారా?

—భూతలస్వర్గం అంటే భూమిమీద ప్రత్యక్షంగా కనబడే స్వర్గలోక మని అర్థం. ఎన్నికలు దగ్గరపడినకొద్దీ రాజకీయ నాయకుల ప్రచారప్రసంగాల్లో ఇది సాక్షాత్కరిస్తూ వుంటుంది. ★

తండ్రి : పాపా ! రోజూ రేడియోలో హిందీ పాఠాలు శ్రద్ధగా వింటున్నావా?

కూతురు : వింటున్నా నాన్నా.

తం : అయితే చెప్పు, తుమ్హారా నామ్ క్యాహై?

కూ : గు...ర్ గుర్ గుర్ గుర్, మేరానామ్...గర్ గర్ గర్......పాపాహై.

తం : ఆ గురగురలుకూడా ఏమిటి ?

కూ : రేడియోలో అలాగే పాఠాలు చెపుతారు నాన్నా !

— సూర్య, అమలాపురం.

* * *

మేష్టారు: పదహారవశతాబ్దమునకు చెందిన కవులనుగురించి మీకేమైనా తెలుసునా?

ఒకవిద్యార్థి : తెలుసునండి!

మే : ఏమిటి?

విద్యార్థి : వారందరూ చనిపోయారండి.

—సుంకర మురళి, విజయనగరము.

# నిర్గమనం

(9-వ పేజీ తరువాయి)

ఇల్లు వస్తుంది. నోట్లో నాలుగు కబళాలు ప్రవేశిస్తాయి. మళ్ళీ యేదో గంట కొడుతుంది గడియారం. అసలు యింతకీ తాను బయలుదేరి యెంత టైమయిందో! కంగారు. అడుగులు వడివడిగా పడతాయి, ఆమళుపు దాటుతాడు. ఆఫీసు ప్రత్యక్షం. మహోన్నత శిఖరం ముంగున్న ఉడతలా—మిడతలా తన్ను భావన చేసుకుంటాడు. మెట్లపై అడుగు వేసేందుకూడా సాహసం కావాలి. కుర్చీలో కూలబడి చెమటోడుస్తాడు. కలంలో సిరా ఉందో, లేదో! నిన్నటికాగితాలు ఆఫీసరుచూసేడో లేదో! మధ్యాహ్నం తనకు కాఫీ అలవాటు లేదు. సూర్యాస్తమానం అయితే తనకు దీపం గత్యంతరం. వెధవ తాలూకా ఆఫీసని! బుడ్డే! — కనీసం లైటైనా లేదు. చీకటి కోణాలు పెంచుతూ ఉంటుంది రూము. వెలుగు తిరిగి చీకట్లో చికాకు విదళిస్తుంది. నల్లగా గొట్టాంనుండి వస్తున్నట్టు పొగ మొహంమీద కొస్తుంది. దీపం బుడ్డి స్థావరం మార్పుచేస్తాడు. ఇహ ఎవరూ లేరు. కొంచెం నీరసంగా ఉంటుంది. పోనీ రేపు చూసుకుందా మనుకుంటాడు.

రోడ్డుమీద తనకన్నా వేగంగా చాలమంది నడుస్తున్నారు. తానూ నడక నేరుస్తున్నాడు. ప్రక్కని రూంలో పంకా రంయ్‌మని తిరుగుతూఉంటే సిగరెట్టు పొగ ఒదుల్తున్నా డాకాయన. లేదు పొమ్మంటూంటే కానీ కోసం పడికాపులు పడి కాలుమీద వాలుతోంది ఒకమ్మాయి. చీకటి కేకలు చీల్చలేక నీరసించే దీపం చాటున గబగబా మేదరి నేస్తం బుట్టలు అల్లుతూ పక్కనున్న చంటిపాపతో చక్కని హాస్యం చేసేడు. నాలుగు రోడ్లమధ్య పాతుకుపోయిన పోలీసు కళేబరం చేతులు చూపుతూ నేఉంది. కాని ఆ మొహం నవ్వుతోంది. ఆ నవ్వే తన్ను వెంబడిస్తోంది. తన్ను వేటాడుతోంది. ఇంట్లో వెంకట్రావ్ యీజీచైర్‌లో సిగరెట్ పొగ వొదుల్తున్నాడు. పక్కయింటి పిల్లలు గొల్లుమని ఆడుతున్నారు. అరోజు మరిరోజు కింద మారకుండా రాముం తన కార్యక్రమానికి తుదిపలుకు పలకాలి (?) ★


నారసింహ లేహ్యము




బంగారు చేర్చబడినది మేహము, నిర్వీర్యత, నిస్సత్తువ, శుక్లనష్టమును హరించి బలమును, కాంతిని, వీర్యవృద్ధిని కలిగించు వరప్రసాదము—

20 తు॥ డబ్బి రు. 8-4-0 పోస్టేజి 15 అ.

కె. సి. పి. &కంపెని. "ఆయుర్వేదసమాజం" పెరిదేపి- నెల్లూరు జిల్లా.

మా నూతన ప్రచురణ

**HOW TO SPEAK & WRITE CORRECTLY.**

ఇంగ్లీషులో వ్రాయబడినది 228 పేజీలు: వెల రు. 2/- పోస్టేజి అ. 10/-

A. S. MONEY & CO. (A. P.)
14, Sambier St., Madras 1.